SKILLTOP.IN

# తెలంగాణ ఉద్యమ చరిత్ర

క్విక్ రివిజన్ • ముఖ్యమైన తేదీలు మరియు సంఘటనలు

**SkillTop.in ప్రీమియం మాక్ టెస్ట్ సిరీస్**

- తెలంగాణ పోలీస్ అసలు పరీక్షా స్థాయిలో ప్రీమియం మాక్ టెస్ట్లు
- ప్రతి ప్రశ్నకు వివరణాత్మక సమాధానం (Detailed Explanation) + రిఫరెన్స్
- ఆల్ ఇండియా ర్యాంక్, పెర్ఫార్మెన్స్ అనాలిసిస్ & వీక్ ఏరియా రిపోర్ట్
- తెలంగాణ ఉద్యమ చరిత్ర సెక్షన్-వైజ్ టెస్టులు + ఫుల్ లెంగ్త్ గ్రాండ్ టెస్టులు

**ఇప్పుడే జాయిన్ అవ్వండి → www.skilltop.in**

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **1888** | మీర్ మహబూబ్ అలీఖాన్ మొదటిసారి ఒక ఫర్మాన్ జారీచేసి ముల్కీ నిబంధనల గురించి ప్రస్తావించాడు. |
| **1919** | మీర్ ఉస్మాన్ అలీఖాన్ ముల్కీ నిబంధనలకు సంబంధించి ఒక ఫర్మాన్ జారీచేశాడు. ఈ ఫర్మాన్‌లో పేర్కొనబడిన నిబంధనలే హైదరాబాద్ ఉద్యోగ, పౌర సర్వీసుల నియమాలుగా ప్రసిద్ధి చెందాయి. |
| **1933** | మీర్ ఉస్మాన్ అలీఖాన్ రెండవసారి ముల్కీ నిబంధనలకు సంబంధించి ఫర్మాన్ జారీచేశాడు. |
| **1934** | హైదరాబాద్ స్థానికుల రక్షణ కొరకు నిజాం సబ్జెక్ట్ లీగ్ (నిజాం ప్రజల సంఘం) ఏర్పాటుచేయబడింది. ఈ సంఘం "హైదరాబాద్ ఫర్ హైదరాబాదీస్" అనే నినాదాన్ని ఇచ్చింది. |
| **1935** | ఈ సంఘం నిజాం ముల్కీ లీగ్‌గా మారింది. దీని అధ్యక్షుడు నవాబ్ మీర్ నిజామత్ జంగ్. |
| **1947 ఏప్రిల్ 27** | హైదరాబాద్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్థాపించబడింది. (ఆపరేషన్ పోలో తర్వాత ఇది రద్దు చేయబడింది) |
| **1948 సెప్టెంబర్ 13–17** | ఆపరేషన్ పోలో / పోలీసు చర్య చోటు చేసుకుంది. హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనమైంది. |
| **1948 సెప్టెంబర్ 18 – 1949 డిసెంబర్** | జె.ఎన్. చౌదరి హైదరాబాద్ సైనిక గవర్నర్‌గా పనిచేశాడు. |
| **1949 ఫిబ్రవరి 6** | జె.ఎన్. చౌదరి ఫర్మానా |
| **1949 నవంబర్, డిసెంబర్** | హైదరాబాద్‌లో జె.ఎన్. చౌదరి ఆకృత్యాలపై పండిట్ సుందర్‌లాల్ కమిటీ నియామకం |
| **1950 జనవరి 26 – 1952 మార్చి 6** | ఎం.కె. వెల్లోడి హైదరాబాద్ పౌర ముఖ్యమంత్రిగా పనిచేశాడు. |
| **1950** | వరంగల్‌లో హయగ్రీవాచారి అధ్యక్షతన మొదటి విశాలాంధ్ర మహాసభ జరిగింది. |
| **1952 ఫిబ్రవరి** | భారతదేశంలో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. |

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **1952 మార్చి 6** | హైదరాబాద్ రాష్ట్ర మొట్టమొదటి ప్రజాస్వామ్య ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావుచే మీర్ ఉస్మాన్ అలీఖాన్ ప్రమాణ స్వీకారం చేయించాడు. |
| **1952 మార్చి 6 – 1956 అక్టోబర్ 31** | బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. |
| **1952 జూలై 26** | గైర్ ముల్కీ ఉద్యమానికి వరంగల్ విద్యార్థులు నాంది పలికారు. |
| **1952 జూలై 28** | బుచ్చయ్య కన్వీనర్‌గా ఒక యాక్షన్ కమిటీ వరంగల్‌లో ఏర్పడింది. |
| **1952 సెప్టెంబర్ 3, 4** | సిటీ కాలేజీ సంఘటన. సిటీ కాలేజీ, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో జరిగిన కాల్పుల్లో అనేకమంది విద్యార్థులు మరణించారు. |
| **1952 సెప్టెంబర్ 9** | సిటీ కాలేజీ పోలీసు కాల్పుల ఘటనపై పింగళి జగన్మోహన్ రెడ్డి కమిటీని నియమించింది. |
| **1952 సెప్టెంబర్** | జి. రామాచారి (చించోలి ఎం.ఎల్.ఏ) హైదరాబాద్ హిత రక్షణ సమితిని స్థాపించాడు. |
| **1952 డిసెంబర్ 28** | పి. జగన్మోహన్ రెడ్డి తన నివేదికను సమర్పించాడు. |
| **1953 అక్టోబర్ 1** | ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. (టంగుటూరు ప్రకాశం పంతులు – CM) |
| **1953 డిసెంబర్ 22** | సయ్యద్ ఫజల్ అలీ నాయకత్వంలో రాష్ట్ర పునర్విభజన కమిషన్ (SRC) ఏర్పాటు చేయబడింది. దీనిలో ఇతర సభ్యులు – హెచ్.ఎన్. కుంజ్రు మరియు కె.ఎం. ఫణిక్కర్. |
| **1954 జూన్** | శ్రీశ్రీ అధ్యక్షతన హైదరాబాద్‌లో రెండవ విశాలాంధ్ర మహాసభ జరిగింది. |
| **1955** | నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి (1967లో పూర్తయ్యాయి) |
| **1955 సెప్టెంబర్ 30** | ఎస్.ఆర్.సి. (రాష్ట్ర పునర్విభజన కమిషన్) తన నివేదికను సమర్పించింది. |
| **1955 డిసెంబర్‌లో** | ఎస్.ఆర్.సి. నివేదిక, చిన్న రాష్ట్రాల ఏర్పాటుపై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ బి.ఆర్. అంబేద్కర్ 'Thoughts on Linguistic States' అనే పుస్తకాన్ని రచించాడు. |
| **1956 ఫిబ్రవరి 20** | ఢిల్లీలో ఆంధ్ర, తెలంగాణ నాయకుల మధ్య పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది. |
| **1956 నవంబర్ 1** | ఆంధ్రప్రదేశ్ అవతరణ, నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి అయ్యారు. |
| **1957** | పార్లమెంట్ తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్టును తీసుకువచ్చింది. |
| **1960** | తెలంగాణ ప్రాంతీయ కమిటీ కె. అచ్యుతరెడ్డి నాయకత్వంలో 20 మంది సభ్యులతో ఏర్పాటు చేయబడింది. |
| **1960–62** | దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమితుడయ్యాడు. |
| **1961** | కె.వి. రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్ మొదటి ఉపముఖ్యమంత్రిగా నియామకం. |
| **1962** | దామోదరం సంజీవయ్య జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించబడడంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు. జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షునిగా ఉన్న నీలం సంజీవరెడ్డి మరల రెండవసారి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రి అయ్యాడు. |
| **1962–64** | నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. 1964లో కర్నూల్ ప్రైవేట్ బస్సు రూట్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో రాజీనామా చేశాడు. దీంతో కాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి |

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| | అయ్యాడు. నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డిలు ఆంధ్ర అహంకారంతో వ్యవహరించి తెలంగాణను అన్ని విధాలుగా నిర్లక్ష్యానికి గురి చేశారు. |
| **1966** | ఆంధ్రప్రదేశ్ అధికార భాషగా ఉర్దూ స్థానంలో తెలుగు అధికార భాషగా ప్రకటించబడింది. |
| **1967** | ఎన్నికల్లో మర్రి చెన్నారెడ్డి ఎం.ఎల్.ఎగా ఎన్నికయ్యాడు. తర్వాత ఇతను కేంద్ర మంత్రి అయ్యాడు. వందేమాతరం రామచంద్రరావు – చెన్నారెడ్డి రిగ్గింగ్ చేసి గెలిచాడని హైకోర్టులో కేసు వేశాడు. |
| **1968 ఏప్రిల్ 26** | మర్రి చెన్నారెడ్డి ఎన్నిక చెల్లదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో మర్రి చెన్నారెడ్డి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశాడు. |
| **1969 జనవరి 5** | కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ స్థానికేతర నియామకంపై నిరసన ప్రదర్శనలు జరిగాయి. అప్పుడే కృష్ణ అనే కార్మిక నాయకుడు నిరాహార దీక్ష చేపట్టాడు. |
| **1969 జనవరి 8** | రవీంద్రనాథ్ అనే విద్యార్థి ఖమ్మం పాల్వంచలో పరిరక్షణల అమలు కొరకు నిరాహార దీక్ష చేపట్టాడు. దీంతో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. |
| **1969 జనవరి 12** | ఓ.యూ.లో అన్ని కళాశాలల విద్యార్థి సంఘాల సర్వసభ్య సమావేశం జరిగింది. |
| **1969 జనవరి 13** | తెలంగాణ ఉద్యమంలో భాగంగా మూడు సంస్థలు ఏర్పడ్డాయి.<br>1. తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి – మల్లికార్జున్ రావు<br>2. తెలంగాణ పరిరక్షణ సమితి – వెంకట్రామరెడ్డి<br>3. తెలంగాణ పరిరక్షణ కమిటీ – కాటం లక్ష్మీనారాయణ |
| **1969 జనవరి 18** | హైదరాబాద్‌లో మొదటిసారిగా పోలీస్ లాఠీచార్జ్, భాష్పవాయు ప్రయోగం జరిగింది. |
| **1969 జనవరి 19** | బేగంపేటలోని ఆనంద నిలయంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. |
| **1969 జనవరి 21, 22** | జీ.ఓ. 36 విడుదల చేయడింది. 1969 ఫిబ్రవరి 28లోగా స్థానికేతరులను తమతమ ప్రాంతాలకు పంపివేస్తామని ఈ జీ.ఓ.లో పేర్కొనబడింది. |
| **1969 జనవరి 24** | సదాశివపేట పోలీసు కాల్పుల్లో శంకర్ అనే యువకుడు మరణించాడు. ఇతను తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన తొలి అమరుడు. |
| **1969 జనవరి 28** | కాళోజీ నారాయణరావు ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన ఉద్యమ సమితి సదస్సు జరిగింది. |
| **1969 ఫిబ్రవరి 3** | హైకోర్టు సింగిల్ జడ్జి చిన్నప్పరెడ్డి జీవో 36ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. |
| **1969 ఫిబ్రవరి 17** | సుప్రీంకోర్టు హై కోర్ట్ తీర్పుపై స్టే విధించింది. |
| **1969 ఫిబ్రవరి 20** | హైకోర్టు డివిజన్ బెంచ్ (ఇద్దరు న్యాయమూర్తులు) ముల్కీ నిబంధనలు రాజ్యాంగ సమ్మతమైనవేనని, అంతే కాని నాన్ ముల్కీలను వెనక్కు పంపడానికి వీలులేదని తీర్పు ఇచ్చింది. |
| **1969 మార్చి 8, 9** | రెడ్డి హాస్టల్ సదస్సు, శ్రీమతి సదాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. |
| **1969 మార్చి 17** | ఉపాధ్యాయులు, ఉద్యోగులు 'తెలంగాణ పోరాట దినం'ను పాటించారు. (ఏప్రిల్ 15న కూడా తెలంగాణ పోరాట దినం పాటించబడింది) (ప్రజాస్వామ్య పరిరక్షణ దినం) |
| **1969 మార్చి 25** | మదన్‌మోహన్ నాయకత్వంలో తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్, తెలంగాణ ప్రజా సమితి (టిపిఎస్)గా అవతరించింది. |

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **1969 మార్చి 29** | సుప్రీంకోర్టు జీవో 36ను కొట్టివేసింది. ఈ తీర్పుతో ప్రభుత్వం 'వాంఛూ' అధ్యక్షతన న్యాయ నిపుణుల కమిటీని ఏర్పాటుచేసింది. |
| **1969 మార్చి 30** | కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేశాడు. |
| **1969 ఏప్రిల్ 4** | సికింద్రాబాద్ పోలీసు కాల్పులు. అనంతరం తెలంగాణ ఉద్యమం బాగా హింసాత్మకంగా మారింది. |
| **1969 ఏప్రిల్ 11** | ఇందిరాగాంధీ అష్టసూత్రాలను ప్రకటించింది. |
| **1969 మే 1** | మే డే / డే తెలంగాణ కోరికల దినం జరుపబడింది. |
| **1969 మే 17** | తెలంగాణ మృతవీరుల దినం జరుపబడింది. |
| **1969 జూన్ 3, 4** | అర్ధరాత్రి ఇందిరాగాంధీ హైదరాబాద్ పర్యటన [Home minister Y.B. Chouhan కూడా వచ్చారు] |
| **1969 జూన్ 20-25** | తెలంగాణలో సత్యాగ్రహం జరిగింది. |
| **1969 జూన్ 27** | కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు. కానీ అధిష్ఠానం దీన్ని తిరస్కరించింది. |
| **1969 జూలై** | జలగం వెంగలరావు హోం మంత్రి |
| **1969 జూలై 10** | తెలంగాణ పరిరక్షణల దినం పాటించాలని కాళోజీ నారాయణరావు పిలుపునిచ్చారు. [నల్ల జెండాల దినం] |
| **1969 జూలై 12** | తెలంగాణ ఫ్లాగ్ డే నిర్వహించబడింది. |
| **1969 నవంబర్** | తెలంగాణ ఉద్యమం తగ్గుముఖం పట్టి, ఉద్యమ విరమణ ప్రకటన కూడా చేయబడింది. |
| **1970** | తెలంగాణ ఉద్యమం పూర్తిగా అంతమైంది. |
| **1970 జూన్** | ఖైరతాబాద్ ఉపఎన్నికల్లో టిపిఎస్ అభ్యర్థి నాగం కృష్ణ, గురుమూర్తి పై విజయం సాధించాడు. |
| **1970 నవంబర్** | సిద్దిపేట ఉపఎన్నికల్లో టిపిఎస్ అభ్యర్థి మదన్‌మోహన్, V.B. రాజు పై విజయం సాధించాడు. |
| **1970 డిసెంబర్** | టిపిఎస్ ఒక రాజకీయ పార్టీగా అవతరించింది. |
| **1971** | ఎన్నికల్లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా సమితి 10 ఎంపి సీట్లు గెలుచుకుంది. మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజా సమితిని కాంగ్రెస్‌లో విలీనం చేశాడు. [గమనిక: ఆ ఎన్నికల్లో 47% votes – TPS కి వచ్చాయి] |
| **1971 సెప్టెంబర్ 18** | టిపిఎస్ కాంగ్రెస్‌లో విలీనం |
| **1971 సెప్టెంబర్ 25** | పి.వి. నరసింహారావు ఎపి ముఖ్యమంత్రి. ఇతను తెలంగాణ నుండి ముఖ్యమంత్రి అయిన తొలి వ్యక్తి. |
| **1972 జనవరి 31** | బేగంపేట విమానాశ్రయం ప్రారంభం. |
| **1972 ఫిబ్రవరి 4** | 5 మంది న్యాయమూర్తుల హైకోర్టు ధర్మాసనం 4-1 తీర్పుతో ముల్కీ నిబంధనలు చెల్లవు అని చెప్పింది. (తెలంగాణ న్యాయమూర్తి కొండా మాధవరెడ్డి చెల్లుతాయి అని తీర్పు ఇచ్చారు.) |
| **1972 మార్చి 20** | అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. పి.వి. నరసింహారావు మరలా ముఖ్యమంత్రి. |
| **1972 సెప్టెంబర్ 15** | భూగరిష్టపరిమితి బిల్లును శాసనసభ ఆమోదం. |

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **1972 అక్టోబర్ 3** | సుప్రీంకోర్టు ముల్కీ నియమాలు రాజ్యాంగబద్ధమైనవే అని తీర్పు ఇచ్చింది. |
| **1972 నవంబర్ 27** | ఇందిరాగాంధీ పంచసూత్రాలను ప్రకటించింది. |
| **1972 డిసెంబర్ 25** | కాకాని వెంకటరత్నం గుండెపోటుతో మరణించాడు. |
| **1973 జనవరి 16** | ముఖ్యమంత్రి పదవికి పి.వి. నరసింహారావు రాజీనామా. |
| **1973 సెప్టెంబర్ 21** | ఇందిరాగాంధీ ఆరు సూత్రాలు ప్రకటించారు. |
| **1974 మే** | ఆరు సూత్రాల ఆధారంగా ఆర్టికల్ 371(డి) రాజ్యాంగంలో పొందుపరచబడింది. [32వ రాజ్యాంగ సవరణ] |
| **1975 ఏప్రిల్ 12** | మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో జరిగాయి. |
| **1975 అక్టోబర్ 18** | ఆర్టికల్ 371(డి) ఆధారంగా రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. (G.O.Ms 674 తెలంగాణలో Zone ల ఏర్పాటు) |
| **1975–77** | భారతదేశంలో అత్యవసర పరిస్థితి కొనసాగింది. ఈ సమయంలో తెలంగాణలో నక్సలైట్ల సంఘటితం/పీపుల్స్‌వార్ గ్రూప్‌ల తరహా కార్యకలాపాలు కొనసాగాయి. |
| **1976 నవంబర్ 27** | వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయాన్ని నూరుల్ హసన్ ప్రారంభించారు. |
| **1977 ఏప్రిల్ 19** | ఎపి తొలి మహిళా గవర్నర్‌గా శారదా ముఖర్జీ ప్రమాణస్వీకారం. |
| **1977 ఆగస్ట్ 27** | జగిత్యాల సమీపంలో రైతు కూలీ సంఘాలు **గొల్లపల్లి** సభను నిర్వహించాయి. |
| **1978 మార్చి 6** | మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. |
| **1978 ఏప్రిల్ 30** | మహారాష్ట్ర, ఎపి, కర్ణాటకల మధ్య గోదావరి జలపంపిణీ ఒప్పందం. |
| **1978 ఆగస్ట్ 15** | రంగారెడ్డి జిల్లా ఏర్పాటు. |
| **1978 సెప్టెంబర్ 7** | **జగిత్యాల జైత్రయాత్ర** జరిగింది. |
| **1980 జనవరి 15** | మెదక్ ఎంపిగా ఇందిరా గాంధీ విజయం. |
| **1981 జనవరి 26** | జూరాల ప్రాజెక్ట్ శంకుస్థాపన. |
| **1982 మార్చి 29** | ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించాడు. |
| **1982 అక్టోబర్ 29** | శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రం, ధవళేశ్వరం బ్యారేజీలను జాతికి అంకితం చేసిన ప్రధాని ఇందిరాగాంధీ. |
| **1983 జనవరి 9** | ఎన్టీఆర్ ఎ.పి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం. |
| **1983** | తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం సత్యనారాయణ నాయకత్వంలో ఏర్పడింది. |
| **1984 ఫిబ్రవరి 26** | మర్రి చెన్నారెడ్డి నేషనల్ డెమొక్రటిక్ పార్టీని స్థాపించారు. |
| **1984** | దేవానందస్వామి వరంగల్‌లో తెలంగాణ పార్టీని స్థాపించాడు. |
| **1984–85** | జయభారత్ రెడ్డి కమిటీ ఏర్పాటు. |
| **1985** | సుందరేశన్ కమిటీ ఏర్పాటు. |

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **1985 డిసెంబర్ 30** | 610 జీవో జారీ. |
| **1985** | తెలంగాణ జనసభ సత్యనారాయణ నాయకత్వంలో ఏర్పడింది. |
| **1987 జూన్** | ప్రతాప్ కిషోర్, షేర్‌ఖాన్, సయ్యద్ షహాబుద్దీన్‌లు ఢిల్లీ పాదయాత్ర చేపట్టారు. |
| **1987** | తెలంగాణ ప్రజా సమితి భూపతి కృష్ణమూర్తి నాయకత్వంలో పునఃస్థాపించబడింది. |
| **1988 జూలై 14** | తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ టి. ప్రభాకర్ నాయకత్వంలో ఏర్పడింది. (ఇది గతంలో 1986లో తెలంగాణ ఇన్ఫర్మేషన్ సెంటర్‌గా ఆవిర్భవించింది) |
| **1989 ఆగస్ట్ 13** | తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ కాచిగూడ బసంతి టాకీస్ వద్ద "మా తెలంగాణ" పత్రికను ఆవిష్కరించింది. |
| **1989–90** | సలాఉద్దీన్ ఒవైసీ (AIMIM) తెలంగాణ సంఘర్షణ సమితిలో చేరి తెలంగాణకు మద్దతు పలికారు. |
| **1994** | మందకృష్ణ మాదిగ, ప్రభాకర్ మాదిగ, కృపాకర్ మాదిగలు కలిసి ఎంఆర్‌పిఎస్‌ను ఏర్పాటు చేశారు. |
| **1996** | మందకృష్ణ మాదిగ చిత్తూరులోని నారావారి గ్రామం నుండి హైదరాబాద్ బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు 23 జిల్లాల గుండా పాదయాత్ర చేపట్టి ఎస్సీ వర్గీకరణ మరియు తెలంగాణ ప్రత్యేక వాదానికి మద్దతు పలికాడు. |
| **1997** | పల్లెర్ల ఇంద్రారెడ్డి జై తెలంగాణ పార్టీని స్థాపించాడు. |
| **1997 మార్చి 8, 9** | నాగరం అంజయ్య, గాదె ఇన్నారెడ్డి, గద్దర్ మొ॥ నాయకులు భువనగిరి సభను నిర్వహించారు. |
| **1997 ఏప్రిల్ 6** | గద్దర్‌పై కాల్పులు జరిగాయి. |
| **1997 ఆగస్ట్ 11** | మార్రోజు వీరన్న, చెరుకు సుధాకర్‌లు సూర్యాపేటలో తెలంగాణ మహాసభను నిర్వహించారు. |
| **1997 అక్టోబర్ 14** | 28 సంస్థలు ఏకమై తెలంగాణ ఐక్యవేదికగా ఆవిర్భవించాయి. |
| **1997 డిసెంబర్ 28, 29** | ప్రొ. సాయిబాబా నాయకత్వంలో వరంగల్ డిక్లరేషన్ ప్రకటించబడింది. |
| **1998** | బిజెపి కాకినాడ తీర్మానంలో 'ఒక ఓటు – రెండు రాష్ట్రాలు' అనే నినాదం ఇచ్చింది. |
| **1998 జూలై 5, 6** | హైదరాబాద్ అంబర్‌పేటలోని రాణాప్రతాప్ హాల్‌లో తెలంగాణ జనసభ నిర్వహించబడింది. ఈ సభలో ఆకుల భూమయ్య తెలంగాణ చరిత్రపై ఒక అవగాహన పత్రాన్ని విడుదల చేశాడు. |
| **1998 అక్టోబర్** | ఖాశీ అధ్యక్షతన తెలంగాణ విద్యార్థుల వేదిక ఏర్పడింది. |
| **2000** | చిన్నారెడ్డి నాయకత్వంలో 41 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ ఫోరం ఏర్పడింది. |
| **2000 ఆగస్ట్ 11** | చిన్నారెడ్డి నాయకత్వంలోని 41 మంది ఎమ్మెల్యేలు సోనియాగాంధీని తెలంగాణ అంశంపై వినతిపత్రం అందజేశారు. |
| **2001** | ఆలె నరేంద్ర తెలంగాణ సాధన సమితిని ఏర్పాటు చేశాడు. |
| **2001 ఏప్రిల్ 27** | టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు కెసిఆర్ జలదృశ్యం (కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం)లో ప్రకటించాడు. |
| **2001 మే 17** | కెసిఆర్ కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో సింహగర్జన నిర్వహించాడు. |

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **2001 జూన్ 25** | చంద్రబాబు నాయుడు 610 జి.వో.పై గిర్‌గ్లాని కమిషను ఏర్పాటు చేశాడు. |
| **2001 జూలై 25** | సి. విఠల్ అధ్యక్షతన తెలంగాణ ఉద్యోగుల సంఘం ఏర్పడింది. |
| **2001 ఆగస్ట్ 18** | టిఆర్ఎస్ ఒక రాజకీయ పార్టీగా ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయింది. |
| **2002** | తెలంగాణ రాష్ట్ర పార్టీని గాదె ఇన్నారెడ్డి స్థాపించారు. |
| **2002 ఏప్రిల్ 27** | టిఆర్ఎస్ యొక్క మొదటి ఆవిర్భావ దినోత్సవం నల్లగొండలో ఎన్.జి. కాలేజీ గ్రౌండ్‌లో జరిగింది. |
| **2002 సెప్టెంబర్ 23 – అక్టోబర్ 7** | పల్లెబాట కార్యక్రమాన్ని కెసిఆర్ చేపట్టాడు. అప్పుడే కరీంనగర్ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అయిన నిమ్మ నరసింహారెడ్డి గుండెపోటుతో మరణించాడు. |
| **2002 సెప్టెంబర్ 30** | రసమయి బాలకిషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ ధూం..ధాం.. కామారెడ్డిలో మొదటి సాంస్కృతిక ప్రదర్శనను నిర్వహించింది. |
| **2003 జనవరి 6** | కెసిఆర్ తెలంగాణ గర్జనను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించాడు. ఈ సభకు హాజరైన ప్రముఖులు – రామ్ విలాస్ పాశ్వాన్, శిబూసోరేన్, మేధాపాట్కర్. |
| **2003 మార్చి 27** | కెసిఆర్ ఢిల్లీకి 1000 కార్ల యాత్ర చేపట్టాడు. |
| **2003 ఏప్రిల్ 27** | టిఆర్ఎస్ యొక్క 2వ వార్షికోత్సవ సభ వరంగల్‌లో 15 లక్షల మందితో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథి – దేవెగౌడ. |
| **2003 సెప్టెంబర్ 9** | ఢిల్లీ మౌలంకర్ హాల్‌లో కెసిఆర్ కన్వీనర్‌గా నేషనల్ ఫ్రంట్ ఫర్ న్యూ స్టేట్స్ ఏర్పడింది. |
| **2003 అక్టోబర్ 22** | 2వ పల్లెబాట కార్యక్రమాన్ని మేడారం నుండి కెసిఆర్ ప్రారంభించాడు. |
| **2004 మే 14** | వైఎస్సార్ ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అయ్యాడు. |
| **2004 జూన్ 7** | రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ పార్లమెంట్ ఉభయసభల ఉపన్యాసంలో తెలంగాణ అంశాన్ని ప్రస్తావించాడు. |
| **2004 జూన్ 23** | టిఆర్ఎస్ పార్టీ వైఎస్సార్ మంత్రివర్గంలో చేరింది. (జి. విజయరామారావు, నాయిని నర్సింహారెడ్డి, సంతోష్‌రెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతారావు, చంద్రశేఖర్, టి. హరీశ్‌రావు) |
| **2005** | తెలంగాణకు సంబంధించి విస్తృత స్థాయిలో అంగీకారం సాధించుటకు ప్రణబ్ ముఖర్జీ నాయకత్వంలో ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. దీంట్లో సభ్యులు – దయానిధి మారన్, రఘువంశ్ ప్రసాద్ సింగ్. |
| **2005 జూలై 28** | టిఆర్ఎస్ మంత్రులు ఎపిలో తమ పదవులకు రాజీనామా చేశారు. |
| **2006 జూలై** | సి. విఠల్ నాయకత్వంలో 26 ఉద్యోగ సంఘాలు కలిసి తెలంగాణ ఉద్యోగుల జెఎసి ఏర్పడింది. సి. విఠల్ తర్వాత దీనికి నాయకుడు సుధాకర్. సుధాకర్ తర్వాత స్వామిగౌడ్ దీనికి అధ్యక్షుడు అయ్యారు. |
| **2006 ఆగస్ట్ 23** | కేంద్ర మంత్రులుగా ఉన్న కెసిఆర్ మరియు ఆలె నరేంద్రలు రాజీనామా చేశారు. కెసిఆర్ తన ఎంపి పదవికి కూడా రాజీనామా చేసి సుమారు 2 లక్షల ఓట్ల మెజార్టీతో మరల గెలిచాడు. |
| **2006 అక్టోబర్ 2** | జయప్రకాశ్ నారాయణ్ లోక్‌సత్తా పార్టీని ఏర్పాటు చేశాడు. రాష్ట్ర ఏర్పాటు మాత్రమే అన్ని సమస్యలకు పరిష్కారం కాదని పేర్కొన్నాడు. |
| **2007 మార్చి 23–27** | తెలంగాణ వంటకాలు, రుచి మరియు సంస్కృతిని తెలుపుటకు నిజాం కళాశాల గ్రౌండ్‌లో తెలంగాణ సంబురాలు నిర్వహించబడ్డాయి. |

SkillTop.in

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **2008** | చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని ఏర్పాటు చేశాడు. ఇతను "సామాజిక తెలంగాణ" అనే నినాదాన్ని ఇచ్చాడు. |
| **2008 ఫిబ్రవరి** | తెలంగాణ అంశంపై ఒత్తిడి పెంచుటకు టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపిలు, 15 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు. |
| **2008 జూన్ 6** | కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతిని ఏర్పాటు చేసి తెలంగాణ సంస్కృతి పట్ల అవగాహన పెంచడానికి కృషి చేసింది. |
| **2008 అక్టోబర్ 18** | టిడిపి తెలంగాణకు అనుకూలమని ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ పంపింది. |
| **2008 నవంబర్ 13** | హైదరాబాద్‌లో జరిగిన సంకల్ప యాత్రలో ఎల్.కె. అద్వానీ – కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో తెలంగాణ ఇస్తానని ప్రకటించాడు. |
| **2009 ఏప్రిల్** | ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తెలుగుదేశంతో కలిసి మహాకూటమిలో భాగస్వామి అయింది. |
| **2009 అక్టోబర్ 9** | పోలీసుకు సంబంధించి హైదరాబాద్ ఫ్రీజోన్‌గా పరిగణించబడుతుందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. |
| **2009 సెప్టెంబర్ 2** | వైఎస్సార్ రచ్చబండ కార్యక్రమానికి పాల్గొనుటకు చిత్తూరుకు వెళ్తుండగా మార్గ మధ్యలో కర్నూలు పావురాల గుట్ట వద్ద హెలికాప్టర్ ప్రమాదంలో మరణించాడు. |
| **2009 అక్టోబర్ 21** | కెసిఆర్ సిద్దిపేట ఉద్యోగుల గర్జనలో పాల్గొని 14(ఎఫ్) రద్దు చేయకుంటే 'కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అనే నినాదం ఇచ్చాడు. |
| **2009 నవంబర్ 21** | ఓయూలోని 26 విద్యార్థి సంఘాలు కలిసి పిడమర్తి రవి ఛైర్మన్‌గా ఓయూ విద్యార్థి జెఎసి ఏర్పడింది. |
| **2009 నవంబర్ 29** | సిద్దిపేట దగ్గర గల రంగధాంపల్లిలో నిరాహార దీక్ష చేయుటకు కెసిఆర్ కరీంనగర్ నుండి బయలుదేరాడు. కానీ అలుగునూరు చౌరస్తా వద్ద కెసిఆర్ అరెస్ట్ చేయబడి ఖమ్మం జైలుకు పంపబడ్డాడు. అదే రోజు శ్రీకాంతాచారి ఎల్.బి. నగర్ చౌరస్తా వద్ద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. |
| **2009 డిసెంబర్ 3** | కెసిఆర్ ఖమ్మం జైలు నుండి హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించబడ్డాడు. అదే రోజు అపోలో డి.ఆర్.డి.ఓ హాస్పిటల్‌లో శ్రీకాంతాచారి మరణించాడు. |
| **2009 డిసెంబర్ 7** | తెలంగాణ అంశంపై రోశయ్య అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాడు. |
| **2009 డిసెంబర్ 9** | తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడతామని కేంద్ర హోంమంత్రి చిదంబరం ప్రకటించాడు. దీంతో కెసిఆర్ నిరాహార దీక్షను విరమించాడు. |
| **2009 డిసెంబర్ 23** | చిదంబరం రెండవ ప్రకటన చేస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేసిన తర్వాత రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నాడు. |
| **2009 డిసెంబర్ 24** | కోదండరాం కన్వీనర్‌గా రాజకీయ జెఎసి ఏర్పడింది. |
| **2010 జనవరి 3** | ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద వంగపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన తెలంగాణ విద్యార్థి మహాగర్జన నిర్వహించబడింది. |
| **2010 జనవరి 5** | ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో తెలంగాణ అంశంపై ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుర్తింపు పొందిన 8 రాజకీయ పార్టీలతో చిదంబరం నాయకత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించబడింది. |
| **2010 జనవరి 30** | 'నా రక్తం నా తెలంగాణ' అనే కార్యక్రమం నిర్వహించబడింది. |
| **2010 ఫిబ్రవరి 3 – డిసెంబర్ 30** | శ్రీకృష్ణ కమిటీ తెలంగాణ అంశంపై ఏర్పడింది. ఈ కమిటీ సభ్యులు – రవీందర్‌గౌడ్, రణబీర్‌సింగ్, అబూసలేహ్ షరీఫ్, వి.కె. దుగ్గల్ (కార్యదర్శి) |

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **2010 మార్చి 9** | జర్నలిస్ట్ సునీల్ కుమార్ వరంగల్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. (ఇతను అమరుడైన తొలి జర్నలిస్ట్) |
| **2011 మార్చి 12** | వైఎస్సార్‌సిపి జగన్ నాయకత్వంలో ఏర్పడింది. ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్ర ఏర్పాటు హక్కు కేంద్రానికి ఉందని, ప్రాంతీయ పార్టీల అభిప్రాయాలు అవసరం లేదని జగన్ పేర్కొన్నాడు. |
| **2011 ఫిబ్రవరి 17 – మార్చి 4** | రాజకీయ జెఎసి సహాయ నిరాకరణ ఉద్యమాన్ని చేపట్టింది. |
| **2011 ఫిబ్రవరి 21** | విమలక్క హన్మకొండలో తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసింది. |
| **2011 మార్చి 1** | రాజకీయ జెఎసి 'పల్లె పల్లె పట్టాలపైకి' కార్యక్రమాన్ని చేపట్టింది. |
| **2011 మార్చి 10** | రాజకీయ జెఎసి మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టింది. |
| **2011 మే 17-19** | తెలంగాణ వేయి మంది జర్నలిస్టులు ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద 'కలం-కవాతు' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. |
| **2011 జూన్ 4-15** | సిపిఐ నాయకుడైన కె. నారాయణ తెలంగాణ పోరుయాత్రను చేపట్టాడు. |
| **2011 జూలై 20** | ఢిల్లీలో ప్రత్యేక తెలంగాణ కొరకు యాదిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. [పార్లమెంటు ముందు] |
| **2011 సెప్టెంబర్ 13 – అక్టోబర్ 24** | రాజకీయ జెఎసి సకలజనుల సమ్మెను చేపట్టింది. |
| **2012 జనవరి 19 – ఫిబ్రవరి 20** | జి. కిషన్‌రెడ్డి పోరుతెలంగాణ యాత్రను మహబూబ్‌నగర్ నుండి చేపట్టి 88 నియోజకవర్గాల్లో పర్యటించాడు. |
| **2012 జూన్ 4** | సునీల్ ప్రయత్నాల ఫలితంగా క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (క్యాట్) ఏర్పడింది. దీని ప్రస్తుత అధ్యక్షుడు – దానం నాగేందర్. |
| **2012 సెప్టెంబర్ 3-5** | జి. కిషన్‌రెడ్డి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ పోరు దీక్ష చేపట్టాడు. |
| **2012 సెప్టెంబర్ 30** | రాజకీయ JAC సాగరహారం/తెలంగాణ మార్చ్ చేపట్టింది. |
| **2012 డిసెంబర్ 28** | సుశీల్ కుమార్ షిండే నాయకత్వంలో ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించబడింది. |
| **2013 మార్చి 21** | రాజకీయ జెఎసి సడక్ బంద్ కార్యక్రమాన్ని చేపట్టింది. |
| **2013 జూలై 30** | సిడబ్ల్యుసి తీర్మానం. 10 జిల్లాల తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ పార్టీ తీర్మానించింది. |
| **2013 ఆగస్ట్ 6** | ఆంటోని కమిటీ / విభజన కమిటీ (సభ్యులు – దిగ్విజయ్ సింగ్, వీరప్ప మొయిలీ, అహ్మద్ పటేల్) |
| **2013 సెప్టెంబర్ 7** | సేవ్ ఆంధ్రప్రదేశ్ సభ ఎల్.బి. స్టేడియంలో జరిగింది. |
| **2013 అక్టోబర్ 8** | ఎ.కె. ఆంటోని నాయకత్వంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటు చేయబడింది. |
| **2013 డిసెంబర్ 5** | ఆంటోని నాయకత్వంలోని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తెలంగాణ ముసాయిదా బిల్లును క్యాబినెట్‌కు సమర్పించింది. ఇది రాష్ట్రపతి వద్దకు పంపబడింది. |
| **2013 డిసెంబర్ 11** | తెలంగాణ ముసాయిదా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపి, 6 వారాల సమయం ఇస్తూ ఏపి అసెంబ్లీకి పంపించారు. |

SkillTop.in

| సంవత్సరం / తేదీ | సంఘటన |
|---|---|
| **2014 జనవరి 23** | 6 వారాల సమయం సరిపోదని, ఇంకా సమయం ఇవ్వాలని ఎపి అసెంబ్లీ రాష్ట్రపతిని కోరింది. దీంతో రాష్ట్రపతి ఒక వారం అదనపు సమయాన్ని ఇచ్చారు. |
| **2014 జనవరి 30** | ఎపి అసెంబ్లీ తెలంగాణ ముసాయిదా బిల్లును తిరస్కరిస్తూ తీర్మానం చేసింది. |
| **2014 ఫిబ్రవరి 3** | తెలంగాణ ముసాయిదా బిల్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు చేరింది. |
| **2014 ఫిబ్రవరి 13** | హోం మంత్రి సుశీల్ కుమార్ షిండే ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. |
| **2014 ఫిబ్రవరి 18** | తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లును లోక్‌సభ ఆమోదించింది. |
| **2014 ఫిబ్రవరి 20** | తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు రాజ్యసభలో ఆమోదించబడింది. |
| **2014 మార్చి 1** | తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. |
| **2014 మార్చి 2** | తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చట్టం (ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం-2014) గెజిట్‌లో ప్రచురించబడింది. |
| **2014 జూన్ 2** | దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది. |

SKILLTOP.IN

# ప్రీమియం ఎగ్జామ్ స్టాండర్డ్ మాక్ టెస్ట్‌లు

పరీక్ష హాల్‌లో కాదు — ఇంట్లోనే అసలు పరీక్షను అనుభవం పొందండి

**◆ ఎగ్జామ్ స్టాండర్డ్ ప్రశ్నపత్రాలు**
TSPSC, SI, Constable, Group-II & III సిలబస్ ప్రకారం రూపొందించిన మాక్ టెస్ట్‌లు.

**◆ వివరణాత్మక సమాధానాలు**
ప్రతి ప్రశ్నకు స్టెప్-బై-స్టెప్ వివరణ, రిఫరెన్స్ సోర్స్‌తో.

**◆ ఆల్ ఇండియా ర్యాంక్**
ప్రతి టెస్ట్ తర్వాత ర్యాంక్, పర్సంటైల్ & టాపిక్-వైజ్ అనాలిసిస్.

**◆ తెలంగాణ ఉద్యమ చరిత్ర స్పెషల్**
సెక్షన్-వైజ్ టెస్టులు + ఫుల్ లెంగ్త్ గ్రాండ్ టెస్టులు.

## ఇప్పుడే ఎన్‌రోల్ అవ్వండి

www.skilltop.in

ప్రీమియం మాక్ టెస్ట్ సిరీస్ · డైలీ కరెంట్ అఫైర్స్ · స్టడీ మెటీరియల్

**Shiva Shankara Vara Prasad — 2023 Batch SI**